క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



బాధిత రైతులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బాడంగి: మండలంలోని రేజేరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో చెరకు క్రషర్లు, ఇంజిన్లు, షెడ్లు కాలిపోగా, బాధిత రైతులు బొమ్మినాయుని అప్పలనాయుడు, రాములను ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గురువారం కలిసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీయగా, రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు. అవకాశం ఉంటే ప్రభుత్వ పరంగా సాయమందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మినాయుని వెంకటనాయుడు, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు



అంబేడ్కర్ జంక్షన్ దగ్గరలో జరుగుతున్న రోడ్డు చదును పనులు

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులోని అంబేడ్కర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ ఐటీ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. అంతకుముందు జరిగిన రోడ్డు పనులతో ఈ ప్రాంతంలోని రోడ్డు అంతా చాలా అధ్వానంగా తయారైంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రాజాం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ చొరవతో రోడ్డు చదును చేసే పనులు చకచకా జరుగుతుండడంతో పట్టణవాసులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థికసాయం



సత్యనారాయణకు చెక్కు అందజేస్తున్న మిత్రులు

బొబ్బిలి: పట్టణానికి చెందిన బారు సత్యనారాయణ సోదరి వివాహానికి ఆయన స్నేహితులు(1981 టెన్త్ బ్యాచ్) ఆర్థికసాయం చేశారు. తమ స్నేహితుడు సోదరి పెళ్లి కోసం డబ్బులకు ఇబ్బందులు పడుతున్నాడన్న విషయం తెలుసుకున్న వారంతా చందాల రూపంలో రూ.65 వేలు సేకరించి, అందజేశారు. సాయమందించిన స్నేహితులకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమణమూర్తి, రామకృష్ణ, శ్రీనివాసరావు, రాంబాబు, శ్రీనివాసరావు, కూర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.52 లక్షల నగదు సీజ్

బొబ్బిలి: పాతబొబ్బిలి అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ వద్ద ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తూ తరలిస్తున్న రూ.1,52,200లను పట్టుకుని సీజ్ చేసినట్లు సీఐ ఎం.నాగేశ్వరరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఎస్ఐ జి.లోవరాజు సిబ్బందితో కలిసి చేపట్టిన వాహన తనిఖీల్లో ఈ నగదు పట్టుబడిందని, వీటిని జెడ్పీ సీఈవోకు పంపించామన్నారు.


ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దృశ్యం

వంగర: మండలంలోని పెదరాజులగుమ్మడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విజయనాగ మాహేశ్వరస్వామి(శివాలయం) ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన మిరియాల నర్సింగరావు, మిరియాల వెంకటరమణలు రూ.లక్షను విరాళంగా గురువారం అందించారు. తండ్రి మిరియాల పకీరునాయుడు మాస్టారు జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మిరియాల సత్యవతమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

60 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్



సారాతో పట్టుబడిన వ్యక్తి

మెంటాడ: మండలంలోని వనిజ గ్రామంలో 60 లీటర్ల సారాతో ఓ వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ముందస్తు సమాచారంతోనే శివారు గ్రామమైన వనిజలో సిబ్బందితో నిఘా పెట్టి నిందితుడిని సారా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆంధ్ర ఎస్సై బొడ్డు దేవి తెలిపారు. అనంతగిరి మండలానికి చెందిన వ్యక్తి సారా తీసుకువస్తుండగా అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు చెప్పారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటు వేసి, మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని గొల్లపల్లిలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన అనేకానేక సంస్కరణలు చేపట్టడంతో పాటు, మరెన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం అమలులోని సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఇదే సంతోషం ఉండాలంటే వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటు తనకు, ఎంపీ ఓటు బెల్లాన చంద్రశేఖర్‌కు వేసి, గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు దిబ్బ సునీత, వాడపల్లి వనజాకుమారి, శ్రీలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు తెర్లి సత్యారావు, వైఎస్సార్ సీపీ నేతలు దమ్మా అప్పచ్చి, తుట్ట తిరుపతి, మండల జనార్దనరావు, సుంకరిపల్లి వాసంతి, రాజగోపాల్, గండి నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.



రాజాం: ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే భద్రయ్య, పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి..

రాజాం: వచ్చే ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే అందరూ ఓటు వేయాలని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజాసంక్షేమ పాలనను కొనసాగించుకోవాలని వైఎస్సార్ సీపీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని మాధవబజార్, శ్రీనివాసరోడ్డు, మార్కెట్ ప్రాంతాల్లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు ప్రతీ ఇంటికి, దుకాణానికి వెళ్లి, ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని వివరించారు. అలాగే గతంలో టీడీపీ సాగించిన మోసపూరిత పాలనను ఎండగట్టారు. అప్పట్లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి, అందులో ఆరు హామీలు కూడా నెరవేర్చలేదని, ఎన్నికల వేళ మరోసారి ప్రజలను మోసగించేందుకు ఆయన సిద్ధమయ్యారని విమర్శించారు. ఇచ్చిన ప్రతీ మాటను నిలబెట్టుకున్న సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించి, ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. రాజాం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ తలే రాజేష్‌ను, ఎంపీగా మరోసారి పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దూబ గోపాలం, శాసపు వేణుగోపాలనాయుడు, ముగడ రవి, పాలవలస శ్యామ్, కోల్ల రమ్య తదితరులు పాల్గొన్నారు.



రాజాం సిటీ: విజయరాంపురంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ నేతలు



బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: మండలంలోని పిరిడి గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొత్స కాశినాయుడు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు, సర్పంచ్ తుట్ట వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంని చేయండి

రాజాం సిటీ: రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బొమ్మినాయుడువలస, విజయరాంపురం గ్రామాల్లో గురువారం పర్యటించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం తెలిపారు. రాష్ట్రంలోని సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీనే అధికారంలోకి రావాలని, ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, సుపరిపాలన కొనసాగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, నక్క వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



రాజాం సిటీ: గడిముడిదాం గ్రామస్తులకు సూచనలిస్తున్న చీపురుపల్లి డీఎస్పీ చక్రవర్తి



రేగిడి: ఉప్పర్నాయుడువలసలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు



రేగిడి: సోమరాజుపేటలో అవగాహన కల్పిస్తున్న ట్రైనీ డీఎస్పీ మహేంద్ర



తెర్లాం: ఉద్దవోలులో మాట్లాడుతున్న బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు

రాజాం సిటీ: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించాలని చీపురుపల్లి డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి కోరారు. మండలంలోని గడిముడిదాం, గురవాం గ్రామాల్లో గురువారం పర్యటించిన ఆయన ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనలను తూ.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల వేళ అనవసరమైన గొడవలు ఆడవద్దన్నారు. ఒకరినొకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, చర్యలకు పాల్పడవద్దన్నారు. ముఖ్యంగా యువత గొడవలకు దూరంగా ఉండాలని, సోదరభావంతో మెలగాలన్నారు. ఒక్కసారి బైండోవర్ కేసు నమోదైతే జీవితాంతం వారిపై నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజాం టౌన్ సీఐ డి.మోహనరావు పాల్గొన్నారు.

రేగిడి: సార్వత్రిక ఎన్నికల వేళ ఎటువంటి తగాదాలు లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా చూడాలని ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వండానపేట, ఉప్పర్నాయుడువలస, చాటాయివలస గ్రామాల్లో ఎన్నికల నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ చూడాలని, ఎవరూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని సూచించారు.

రేగిడి: ప్రజలంతా సోదరభావంతో మెలగాలని, ఎన్నికల్లో ఎటువంటి గొడవలు జరగకుండా చూడాలని చీపురుపల్లి డీఎస్పీ చక్రవర్తి, ట్రైనీ డీఎస్పీ ఎస్.మహేంద్ర అన్నారు. మండలంలోని సోమరాజుపేట గ్రామంలో ఎన్నికల సమయంలో విధించే బైండోవర్ షరతులు, సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల వేళ ఎవరూ ఎటువంటి అల్లర్లు సృష్టించవద్దని, అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఐ ఇ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెర్లాం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలంతా సహకరించాలని బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీనివాసరావు కోరారు. మండలంలోని ఉద్దవోలు, సుందరాడ గ్రామాల్లో ఎన్నికల నిబంధనలు, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, మండలంలోని అన్ని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో తెర్లాం ఎస్ఐ ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే

- రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రాజాం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. స్థానిక పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళలర్పించారు. అంటరానితనాన్ని అడ్డుకోవడమే కాకుండా, మహిళా విద్య ఆవశ్యకతను చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. అక్షరజ్ఞానం అన్నిటి కన్నా ఎంతో విలువైనదని, బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళల ఉన్నత చదువులకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల్లో సామాజిక తత్వవేత్తగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ, రూరల్ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడులు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీలు నక్క వర్షిణి, యాలాల వెంకటేష్‌లు, జేసీఎస్ కన్వీనర్లు పాలవలస గోపి, కామోదుల శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు వంజరాపు విజయ్ కుమార్, గెడ్డాపు అప్పలనాయుడు, రేజేటి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



రాజాం: పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న డాక్టర్ తలే రాజేష్ తదితరులు

రామభద్రపురం: మండలంలోని కొట్టక్కి గ్రామంలో మండల టైలర్స్ సంఘం అధ్యక్షుడు ఇమంది వెంకటరమణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రౌతు లక్ష్మణరావు, కొత్తనాపల్లి అప్పారావు తదితరులు కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. పూలే గొప్ప సామాజిక, సంఘ సంస్కర్త అని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రామభద్రపురం:

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించాలని ప్రధానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ ఎన్విరాన్‌మెంట్ క్లస్టర్ కో–ఆర్డినేటర్ వి.రమాదేవి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మొక్కల పెంపకంతోనే జీవుల మనుగడ ఆధారపడి ఉందని, అందరూ బంగారు భవిష్యత్‌కు పర్యావరణాన్ని రక్షించుకోవాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత తెలియజేసేలా వ్యాసరచన పోటీతో పాటు పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పర్యావరణ, వ్యాయామ ఉపాధ్యాయిని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో ఏపీ ఎన్విరాన్‌మెంట్ క్లస్టర్ కో–ఆర్డినేటర్ రమాదేవి, విద్యార్థులు

ఔదార్యం



ఆశ్రమ నిర్వాహకులకు మొక్కలు అందిస్తున్న అచ్యుత్‌కుమార్

రాజాం సిటీ: స్థానిక రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు బి.వి.అచ్యుత్‌కుమార్ తన ఔదార్యం చాటుకున్నారు. పట్టణ పరిధిలోని కొండంపేట సమీపంలో ఉన్న అనాథ వృద్ధాశ్రమానికి రూ.23 వేల విలువైన మొక్కలు, ట్రీగార్డులు అనాథ శరణాలయ నిర్వాహకులు పి.శ్రీనివాస్‌కు గురువారం అందించారు. వృద్ధులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలన్న సదుద్దేశ్యంతోనే తమవంతు సహాయంగా మొక్కలు అందించామని అచ్యుత్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ అధ్యక్షులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వే'దన తీరింది..





చిత్రంలో కనిపిస్తున్నది.. రేగిడి మండలంలోని ఉంగరాడమెట్ట–అంబఖండి రోడ్డు. గతంలోని టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు చాలా అధ్వానంగా ఉండేది. దీంతో అటువైపుగా వెళ్లే వారంతా తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇదే సమస్యను ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ల దృష్టికి తీసుకువెళ్లగా, వారి చొరవతో మంజూరైన రూ.1.50 కోట్లతో 5 కిలోమీటర్ల మేర కొత్తగా తారురోడ్డు నిర్మించారు. చాలారోజుల తర్వాత తమ వేదన తీరిందని, అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తుల మేరకు సమస్య పరిష్కరించినందుకు గాను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. –రేగిడి

నేడు సంతకవిటిలో ఎన్నికల ప్రచారం

సంతకవిటి: మండల కేంద్రంతో పాటు మండలంలోని చిన్నయ్యపేట, కాకరాపల్లి, మందరాడ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ పాల్గొంటారని, మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులంతా హాజరుకావాలని కోరారు

వంగరలో వెయ్యి లీటర్ల బెల్లం ఊట..

వంగర: మండల పరిధి జేకేగుమ్మడ గ్రామ సమీపంలో సారా తయారీకి సిద్ధం చేసిన వెయ్యి లీటర్ల పులిసిన బెల్లం ఊటను రాజాం ఎస్ఈబీ పోలీసులు గురువారం ధ్వంసం చేశారు. గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న సారా తయారీ శిబిరాలపై ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేశారు. ఈ సందర్భంగా గుర్తించిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తే ఉపేక్షించేది లేదని, వివరాలుంటే తమకు సమాచారం అందించాలని ఎస్ఈబీ సిబ్బంది ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్ఈబీ ఎస్సైలు ఎస్.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది

భక్తిశ్రద్ధలతో రంజాన్



బొబ్బిలిలో ప్రత్యేక నమాజ్‌లు చేస్తున్న ముస్లింలు

వాడవాడలా రంజాన్ పండగను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ముస్లిం సోదరులంతా తమకు దగ్గరలోని మసీదులకు వెళ్లి, ప్రత్యేక నమాజ్(ప్రార్థన)లు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని, ఈద్ ముబారక్(పండగ శుభాకాంక్షలు) చెప్పుకున్నారు. ఏటా ఈ రంజాన్ మాసంలో వచ్చే నెలరోజులూ ముస్లింలంతా కఠోర నియమాలతో ఉపవాస దీక్ష పాటిస్తూ అల్లాహ్‌ను ఆరాధించడం, ఇస్లాం పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను పఠించడం, పేదలకు దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తుండడం విశేషం. –సాక్షి నెట్‌వర్క్.



బాడంగి: మండల కేంద్రంలోని మసీదులో ఖురాన్ సూక్తులు తెలియజేస్తున్న మత పెద్ద



రామభద్రపురం అల్ మదీనా మసీదులో రంజాన్ వేడుకల్లో ముస్లిం సోదరులు



రేగిడి: తాటిపాడు మసీదులో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

కొలతల ప్రకారం పనులు చేయాలి

రాజాం సిటీ: కొలతల ప్రకారం పనులు చేయాలని ఏపీవో కె.సాయిరాం సూచించారు. మండల పరిధిలోని కంచరాం చుట్టుచెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించిన ఆయన కనీస వేతనం రూ.300 వచ్చేలా రెండు పూటలా నిర్దేశిత కొలతల్లో పనులు చేయాలని తెలిపారు. ఎండల తీవ్రంగా ఉన్న నేపథ్యంలో టెంట్లు వేయాలని, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.

అన్నదానం

బొబ్బిలి: స్థానిక సీహెచ్‌సీ వద్ద గర్భిణులకు పట్టణంలోని సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. సాయి ప్రేమామృత పథకంలో భాగంగా గర్భిణులకు ఈ పౌష్టికాహారం అందిస్తున్నామని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బేతనపల్లి లక్ష్మణరావు తెలిపారు.